నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 25, డిసెంబర్ 2024 8 పేజీలు

## పిల్లా పాపలతో సమ్మెలో పాల్గొన్న
# ఆశ్రమ పాఠశాల టీచర్స్



భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) - తమ న్యాయ పరమైన డిమాండ్ లను నెరవేర్చాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సీ.ఆర్.టి ) సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 5 వ రోజుకు చేరింది.

2లో

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో ప్రైవేట్ వ్యక్తుల,
# దళారుల దౌర్జన్యం ఏమిటి..?




**ప్రైవేట్ వ్యక్తుల, దళారులకు అన్ని అనుకూలమే అంటున్న అధికారులు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో రోజు రోజుకు ప్రైవేట్ వ్యక్తుల, దళారుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని పలు విమర్శలు వినపడుతున్నాయి. కులలా వారిగా సెక్యూరిటీ గార్డులను ఇవ్వకపోతే కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని అక్కడ పనిచేసే సూపర్వైజర్లను తీసివేయాలని చెప్పడం చూస్తుంటే అందరూ ఆశ్చర్యనికి గురవుతున్నారు. దీనికి తోడు అధికారులు వారికి వంతపాడుతూ సపోర్ట్ చేస్తున్నారని, టెండర్ వేసినప్పుడు పర్చేస్ విభాగంలో ఉన్నటువంటి నియమ నిబంధనలను ఆచరించటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

2లో




- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలతో తేటతెల్లం
- రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం ఎక్కి అదే రాజ్యాంగ కర్త ను అవహేళన
- అమిత్ షా రాజీనామా కోరడం నైతిక హక్కు
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- అమిత్ షా వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే
# బిజెపి ఉద్దేశం



ఖమ్మం, సూర్య బ్యూరో : రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.

2వ పేజీలో...

# ముక్కోటి పనులు త్వరగా పూర్తి చేయాలి

రానున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగవద్దు

అధికారులకు ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్..



2లో

## అనుమతి లేకుండా
# బాంబు బ్లాస్టింగ్





- ఓ చిన్నారికి గాయాలు
- దెబ్బ తిన్న గృహాలు, పైపు లైనులు

7లో

ఖమ్మం జిల్లా ప్రజలకు, సూర్యపాఠకులకు నేటిపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం
ఖమ్మం

# రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ఉద్దేశం

అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బిజెపి భావిస్తుంది అని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారని ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంట్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కోరుతున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించినటువంటి ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన కలుగుతుందంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావికృషిని గుర్తించి అందరూ నివాళులర్పిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు బలహీన వర్గాలు గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించినదని అన్నారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అమిత్ షా వాక్యాలు భారతదేశ అన్ని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నాయని బిజెపి నీచ సంస్కృతికి తెర లేపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ పునరాలోచించుకోవాలి అని అంబేద్కర్ పై అణిచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టరుకు మేమోరాండం అందించారు.



ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ ఎన్ టి యు సి, మహిళా,సేవాదళ్ ,ఎస్సీ సెల్ , కిసాన్ సెల్, కాంగ్రెస్ ఓబీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్ ఏ . ఐ.సి.సి.ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జడ్పీ సెంటర్ నందు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ , ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ నగర కాంగ్రెస్ కమిటి కార్య నిర్వాహక అధ్యక్షులునాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ.ఎన్.టి.యు.సి ,మహిళా,సేవాదళ్, ఎస్సి సెల్,కిసాన్ కాంగ్రెస్, ఓ .బి.సి.సెల్,మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ గార్లు, రాష్ట్ర ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, హారికా నాయుడు, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, వేజెండ్ల సాయి, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మి వెంకన్న,మిక్కిలినేని మంజులనరెందర్,ఎం.డి ముస్తఫారఫేధాభేగం, కొప్పెర సరితఉపేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, రాపర్తి శరత్, పాలెపు విజయవెంకన్న,పైడిపల్లి రోహిణిసత్యనారాయణ, మందడపు లక్ష్మి మనోహర్,పాకాలపాటి విజయనిర్మలశేషగిరి, షేక్ జాన్ భి మీరా, రావూరి సైదుబాబు గార్లు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, చల్లా ప్రతిభరెడ్డి, లక్ష్మి, షేక్ నసీమ,అనిల్, దొడ్డ ప్రవీణ్,ఏలూరి రవి,బాణాల లక్ష్మణ్,నరాల నరేష్, గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,సంపటం అరసింహారావు,సాదే శంకర్, తూములూరి లక్ష్మినరసింహారావు,కల్వకుంట్ల గోపాల్, గడ్డికొప్పుల ఆనందరావు, ఎం.డి. వై పాషా, కందుల శ్రీను, కొలిపొంగు రమేష్, మరియు ఇతర కార్పొరేటర్లు , జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,ఖమ్మం నగర డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లా పాపలతో సమ్మెలో పాల్గొన్న ఆశ్రమ పాఠశాల టీచర్స్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్‌లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు. మహిళ సీఆర్టీ లకు వేతనంతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పోయిన సిఆర్టి లకు రూ 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. సీఆర్టీ లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించి 61 సంవత్సరాలు నిండిన సీఆర్టీ లకు రూ 25 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలన్నారు. సీఆర్టీల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని, మహిళా సీఆర్టీ లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ అమలు చేసి, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.మద్దతు తెలిపిన సంఘాలు రాష్ట్ర టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రమోహన్ టి డబ్ల్యు టి యూ రాష్ట్ర నాయకులు మోహన్ లాల్,వివిధ ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర శివ నాయక్, రాష్ట్ర నాయకులు రూప్లా నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుపులేటి శ్రీను, రవికుమార్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్, వీరన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం నాయక్, వీరన్న , హరిరం, రాందాస్ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో ప్రైవేట్ వ్యక్తుల, దళారుల దౌర్జన్యం ఏమిటి..?

మొదటి పేజీ తరువాయి

సెక్యూరిటీ ఏజెన్సీని, అందులో పని చేసే సెక్యూరిటీ ఎండి చెప్పినట్టు వినే సూపర్వైజర్ ను కాపాడవలసిన బాధ్యత సింగరేణి అధికారులకు లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెక్యూరిటీలో పని చేయని దళారులు వచ్చి సింగరేణి అధికారులకు ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని, సూపర్వైజర్లను తీసేయాలని అనడం ఎంతవరకు సమంజసం అంటూ సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. సెక్యూరిటీని నమ్మి ఇక్కడ ఏజెన్సీ ని నడుపుతున్న వారికీ యజమాన్యం ఎలాంటి రక్షణ కల్పిస్తుందని, దళారులు, కుల సంఘాల నేతలు చెప్పే మాటలు విని ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలనడం సమంజసం కాదని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ సూపర్వైజర్ల మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కొంత మంది స్వార్థపరులు అన్నప్పుడు సింగరేణి అధికారులు వారికి ఎందుకు సమర్థిస్తు సహాయం చేస్తున్నారని, ప్రైవేట్ వ్యక్తులకు, అధికారులకు ఎలాంటి సంబంధాలు ఉన్నాయి అని పలువురు చర్చించుకుంటున్నారు. ఒక్కొక్క సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ కు రూ 1లక్ష నుంచి రూ 2లక్షల వరకు అమ్ముకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వాళ్లకు అధికారులు సహాయం చేయాల్సిన అవసరం ఏంటి అనే ప్రశ్న తలేత్తుతుంది. ప్రైవేట్ వ్యక్తులతో అధికారులకు ఉన్న సఖ్యత వలన వారు చేసే తప్పుల వలన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కూడా ఇలాంటి గొడవలలో ఆలోచించవలసిన అవసరం వస్తున్నదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కిందిస్థాయిలో ఉన్న వాళ్ళు సరియైన నిర్ణయం తీసుకోకపోతే పైన ఉన్న వాళ్ళు కూడా సంకోచంలో అవునా? కాదా? అనే ఆలోచనలో పడుతున్నారు. ఈ తప్పు ఎవరిది, ఎందుకు వెనక ముందు అవుతున్నారని సెక్యూరిటీ సిబ్బంది సంధిగ్ధంలో పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుబాటులో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్మెంట్ ను అధికారులు ఎందుకు ఉపయోగించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. సింగరేణిలో పనిచేసే కార్మికులను గాని కాంట్రాక్టర్లు గాని కాపాడవలసిన బాధ్యత సింగరేణి అధికారులకు ఉన్న కూడా బయట వారి మాటలు విని సింగరేణి సంస్థ కాంట్రాక్టర్లను, సింగరేణిలో పనిచేసే సూపర్వైజర్లను గార్డులను హింస పెట్టడం సరైనా విధానం కాదని సెక్యూరిటీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రైవేట్ వ్యక్తుల జోక్యానికి కళ్లెం వేయకపోతే సంస్థలో పనిచేస్తున్నా సిబ్బందికి ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** క్రైస్తవ కుటుంబాలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ధనిక తరతమ్యంలోకుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొల్పినవారమవుతామని, ప్రజా స్వామ్య భారత దేశంలో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు.

## ముక్కోటి పనులు త్వరగా పూర్తి చేయాలి

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** ముక్కోటి ఏకాదశి మహెూత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.భద్రాచలంలో జరగనున్నముక్కోటి ఏకాదశి పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం భద్రాచలంలో పర్యటించిన కలెక్టర్ జరగబోయే ముక్కోటి ఏర్పాట్లను ఆయన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కె, దామోదర్ రావు, టెంపుల్ ఈ ఓ రమాదేవి తో కలిసిపరిశీలించారు. ఈనెల 31 నుంచి వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యాఅధికారులు సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని, పనులువేగవంతం చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.వచ్చేఏడాది జనవరి 9న జరగబోయే తెప్పోత్సవంకార్యక్రమానికి సంబంధించి స్వామివారిని నదీవిహారం జరిపేందుకు ఉపయోగించే హంసవాహనాన్ని కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఉత్తర ద్వారం, గ్యాలరీల ఏర్పాట్లనుపరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.



ఈ ఏడాది భారీ ఎత్తున లక్షలాది మంది భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉంది కనుక పారిశుద్ధ్యం త్రాగునీరు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పాట్లు చేయడంలో అధికారులు దృష్టి సారించాలని నిర్లక్ష్యం చేయరాదని, అధికారులు సమన్వయముతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# ఎస్. సి ఆర్.ఎస్ .కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ చర్యలు భేష్ : డీజీఎం మదన్ నాయక్



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సివిల్ రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ చర్యలను ప్రశంసించిన కొండాపురం హ్యాండ్ లోడింగ్ ప్లాంట్ డీజీఎం మదన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్పీ నుండి తో గూడెం రైల్వే స్టేషన్ వరకు సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న వంటి రైల్వే లైన్ పై నిర్వహణ, రక్షణ చర్యలకు సంబంధించి కాంట్రాక్ట్ కార్మికుల పనితీరు భేషుగ్గా ఉందని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు కితాబిచ్చారు. మంగళవారం ఆయన సింగరేణి 55వ రక్షణ పక్షోత్వాల సందర్భంగా రైల్వే ట్రాక్ లైన్ సందర్శించారు.గత నెల రోజులుగా లైన్ పై కార్మికులు చేస్తున్న పనిని గమనించి వారిలో రక్షణతో కూడుకున్న విధివిధానాలను గుర్తించి 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి, జి నాగేశ్వరరావుకు బెస్ట్ వర్కర్స్ అవార్డు జ్ఞాపికని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులు ప్రోత్సహిస్తున్న జీఎం దుర్గం రామచందర్, సివిల్ ఏజీఎం ధనసరి వెంకటేశ్వర్లు, కెసిఎస్‌పిడి జీఎం మదన్ నాయక్, ఇంజనీర్ సందీప్ కి సివిల్ సూపర్వైజర్లకు ధన్యవాదాలు తెలిపారు. వారు అందిస్తున్న స్ఫూర్తి తోటి మరింత కృషితో పని చేయుటకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ట్రాక్ మేట్ ఏ మంగీలాల్, లైన్‌మెన్ జి శ్రీనివాస్, గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, వి శంకర్ నాయక్ ఐ గోపి, కే నాగరాజు,ఎం వెంకటేశ్వర్లు, కే శ్రీను, వై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మునగపంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి చెంద్రశేఖర్ రెడ్డి

### రైతులకు పంట జాగ్రత్తపై పలు సూచనలు



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఆదేశాల అనుసారం మండలంలో ప్రత్యామ్నాయ పంటగా మునగ సాగును అభివృద్ధి చేయాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలో మునగ పంటను వేసే క్రమంలో మండల రైతులతో చర్చించి రైతులకు మునుగ పంటపై అవగాహన కలిగించి మండలంలో సుమారు 55 ఎకరాలలో పంటను రైతుల తో ఏర్పాటు చేయించి ముష్టిబండ, ఆసన్నగూడెం, మల్కారం, దమ్మపేట, గ్రామాలలో వేసిన మునగ పంటను పరిశీలించి పంట జాగ్రత్తలను రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ పురాతనం నుండి అందరికీ తెలిసిన మునగ పంట కు రోజురోజుకీ మంచి డిమాండ్ పెరుగుతుందని ఈ క్రమం లోనే రైతులం దరూ లాభసాటిగా ఉండేందుకు మునగ పంటపై దృష్టి సారించాలని మొక్క నాటిన తర్వాత 7 నుంచి 8 నెలల లోపు కాయలు కాచే దశకు చేరుకుంటుందన్నారు. ఎండాకాలంలో పొలాలలో ఖాళీగా వదిలివేయకుండా మునగ సాగుతో ఇతర పంటలు కంటే లాభసాటిగా ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. ఈ దిశలోనే తక్కువ నీటితో పంట సాగు చేసే మునగ పంట సాగు అభివృద్ధికి రైతులు ముందుకు రావాలని కోరారు. మునగ పంట సాగు కోసం ప్రభుత్వం అన్ని విధాల సబ్సిడీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఈనెల 27,28 తేదీలలో టోకెన్ సమ్మె

### నోటీసు ను గ్రామపంచాయతీ ఈవో కు అందజేసిన సిఐటియు



**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్) -** గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు వెంటనే పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్, సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు పలు సమస్యల డిమాండ్ల తో కూడిన మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వివిధ డిమాండ్ల సాధనలో భాగంగా గత ఏడాది కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని వాపోయారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కార్మికులకు రూ 18 వేలు కనిస్తుందా వేతనం ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని, అసెంబ్లీ ఎన్నికల కు ముందు సీఎం రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 17 న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించామని కార్మికుల సమస్యల పరిష్కారానికి అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి వెంటనే ఇచ్చినఅనుమతిని ప్రభుత్వము రద్దు చేసిందని ప్రభుత్వంపై వారు విరుచుకుపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను పోలీసుల చేత ఎక్కడి కక్కడ అక్రమ అరెస్టు లు గృహ నిర్బంధం చేయించారన్నారు .ఈనెల 27,28న రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహించాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చినపిలుపు మేరకు సమ్మెకు చేయబోతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించకపోతే జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె కి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి, చెన్నకేశవలు,తదితరులు పాల్గొన్నారు.

# రూ 14 లక్షలు ఎల్‌ఓసీ చెక్కును అందచేసిన యం యల్ ఏ జారె..



**దమ్మపేట సూర్య (మేజర్‌న్యూస్) -** మండల కేంద్రంలోని బంజారా కాలనీకి చెందిన ధర్మావతు ఏసు మాధవి దంపతుల ఇద్దరు కుమార్తెలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉండటంతో మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఇద్దరు బాలికల ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 14 లక్షలను మంజూరు చేయించి మంగళవారం గండుకుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే జారె క్యాంప్ ఆఫీస్ వద్ద ఎల్‌ఓసి చెక్కును మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ అందజేశారు.ఈ గ్రామంలోనే ఇద్దరు బాలికలకు వినికిడి లోపం ఉండటంతో మొదటి విడతలో కాత్యాయిని అనే బాలికకు రూ 6లక్షల 50 వేలు, రెండో విడతగా కావ్య గుణ శ్రీ అనే బాలికకు రూ 7లక్షల 50వేలు ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేశారు. ఈ క్రమం లోనే ఎమ్మెల్యే జారె మంజూరు చేయించిన 14 లక్షలు రూపాయలతో త్వరలోనే హైదరాబాద్ హాస్పిటల్ లో ఇద్దరు బాలికలకు ఆపరేషన్ నిర్వహించబడుతుందని మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ తెలిపారు ఆపరేషన్ అయ్యే ఖర్చులో ఎల్‌ఓసిని మంజూరు చేయడం పట్ల బాలికల తల్లిదండ్రులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ద్వారక వీధి నూతన ఆర్చ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు మండలంలో కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ద్వారకా వీధి లో నూతనంగా నిర్మించిని ఆర్చ్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. అనంతరం స్థానికులు ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నారని,ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. తదుపరి స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకి వినిత పత్రం సందర్శించారు. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , గుడిపూడి కోటేశ్వరరావు, ఎం .లోకేష్ , సత్తన్న,రాజు,ఎం భాస్కర్ రావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంఎల్ఏ హరిప్రియ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** నేడు క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రేమ, కరుణ, త్యాగం, శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని హరిప్రియ కోరారు.

# బొర్ర వీరస్వామి ఆశయాలను కొనసాగిద్దాం - బానోతుఊక్ల



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు సబ్ డివిజన్ నాయకుడు, ఇల్లందు మాజీ ఎంపిపి బొర్ర వీరస్వామి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఊక్ల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బొర్ర వీర స్వామి 20వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో గల ఆయన స్మారక స్తూపం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలతో ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఊక్లా మాట్లాడుతూ బొర్ర వీరస్వామి తన చిన్నతనం నుండె విప్లవ రాజకీయాలకు అకర్షితుడై సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ లో చేరి ఇల్లందు ప్రాంత ప్రజల పోడు భూమి , ప్రజల సమస్యల పై ఉద్యమాలు నిర్వహించాడని కొనియాడారు. పార్టీ తరుపున ఇల్లందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికై పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ప్రజలకు కావలసిన పనులు చేశాడన్నారు. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా విప్లవ రాజకీయలను బలపరుస్తూ ఎన్నో కష్టాలకు ఓర్చి పార్టీలో నిలిచిన ధైర్యశాలిగా పేరుగాంచాడని తెలిపారు. బొర్ర వీరస్వామి ఎదుగుదల ను ఓర్వలేని దుండగులు -2004 డిసెంబర్ 23 న ఇంట్లో నిద్రలో ఉన్న వీరస్వామి ని అతి కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు . హత్య జరిగి 20 సంవత్సరాలు కావస్తున్నా నేటికి హంతకులు ఎవరనేది పోలీసు అధికారులు, పాలకులు నేటికీ తేల్చ లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరస్వామి ఎద్దైతే అశయాలకోసం సాధన కై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కందగట్ల సురేందర్, రాంచందర్, బిన్ కాంతారావు, భూషణం,పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కార్యదర్శి జె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం 25, డిసెంబర్ 2024

# క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది..

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** క్రైస్తవ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పండగ కానుక నగదు చెక్కును క్రైస్తవ పాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తన గెలుపుకు క్రైస్తవ సోదరులు విశేషంగా కృషి చేశారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మానవ జీవనశైలికి ఏ పని తలపెట్టిన ఈరోజే చేసుకోవాలని, రేపటికి వాయిదా వేయవద్దని రేపటి రోజు మనది కాదన్నారు. దేవుడి శాంతి సందేశం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. అనంతరం మండలంలోని పాస్టర్లు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ ఎల్ ప్రసన్న , మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, మైనార్టీ నాయకులు షేక్ గఫర్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసిన సిఐ అశోక్



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో జగదాంబ సెంటర్లో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తూ వాటికి సంబంధించిన , లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలను సిబ్బందితో తనిఖీ చేసి పరిశీలించి సరైన పత్రాలు లేని వాటిని వాహనాలకు సీఐ గూడా అశోక్ తగిన జరినామా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే అతివేగాన్నినియంత్రించాలని, మద్యం సేవించి, అలానే మైనర్లలు వాహనాలను నడపవద్దని ఆటో, మ్యాజిక్ లో పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించుకో వద్దని ఆయన సూచించారు. ఈ మధ్యకాలంలో మితిమీరిన వేగంతో, వాహనాలను ఓవర్టేక్ చేయటం, మద్యం సేవించి వాహనాలను నడపడం వల్లయాక్సిడెంట్ జరగడంతో పాటు, ప్రాణాలు కోల్పోతున్నారని, మోటార్ వెహికల్ చట్టంలో నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు.

# అరుదైన అవార్డు గ్రహీత వెంకట రమేష్....

## అభినందించిన కేఎల్ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ కె నాగమణి.




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేఎల్ఆర్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న పి వెంకట రమేష్ కు అత్యంత విద్యా సలహాదారుగా అవార్డుతో గౌరవింపబడ్డారు. ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారాప్రతిష్టాత్మకమైన మోస్ట్ ఎడ్మి రడ్ అకాడమిక్ అడ్వైజర్ అవార్డు లభించింది. ఈనెల 21వ తేదీన హైదరాబాదులోని తాజ్ డెక్కన్ లో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డ్స్ 2024 వేడుకలో ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎంపీ బంగారు లక్ష్మణ్, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు లు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఏ లెగసి ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ అకాడమిక్ గైడెన్స్ గా పి వెంకట రమేష్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలోఆదర్శప్రాయమైన సేవలను అందించారు. ఆసియా టుడే ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ గుర్తింపు. అతని అచంచలమైన నిబద్ధత అంకితభావం, అకాడమిక్ ల్యాండ్ స్కేప్ పై గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి అకాడమిక్ ఎక్సలెన్స్ లో నిజమైన నాయకుడిగా అతనిని గౌరవించినది. ఈ సందర్భంగా కె.ఎల్.ఆర్ విద్యాసంస్థల చైర్పర్సన్ కె నాగమణి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రైతు ఆరుకాలం కష్టపడ్డ ఆఖరి క్షణంలో ప్రకృతి వైపరీత్యం





## శ్రమ అంతా బూడిదల పోసిన తన్నీరు

## ప్రతి ఏటా తప్పని తిప్పలు

## ధాన్యం కేంద్రాలకు కరువైన అధికారుల పర్యవేక్షణ

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని నెల్లిపాక సహకార సంఘ పరిధిలో తుమ్మలచెరువు ఆయకట్టు కింద సుమారు పదివేల సాగు భూముల్లో వరి ధాన్యం విస్తృతంగా పండిస్తారు. ప్రతి సంవత్సరం రైతుకి ప్రకృతి వైపరీత్యాల వల్ల తిప్పలు తప్పడం లేదు.

## శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు.

ఆరుకాలం కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమశాతం, తాలు, ఎఫ్ ఏ క్యూ నామ్స్ ప్రకారం ధాన్యాన్ని ఆరబోసుకొని, ప్యాడి క్లీనర్స్ ద్వారా ధాన్యాన్ని శుద్ధి చేయాలంటే కొన్ని నిబంధనలను తప్పనిసరి. వాటిని అనుసరించాలి అంటే రైతుకి కనీసం 10 నుంచి 15 రోజులు సమయం తీసుకుంటుంది. తీరా తేమ శాతం వచ్చింది అనే లోపు పకృతి వైపరీత్యాల వల్ల జల్లులు, కుర వడంతో మళ్లీ రైతుకి యధాస్థితిగా తమ ధాన్యాన్ని ఆర పెట్టాల్సి వస్తుంది. ఆఖరి క్షణం ప్రకృతి కరుణించకపోవడంతో వారి శ్రమ అంతా బూడిదల పోసిన పన్నీరే.

## అధికారుల పర్యవేక్షణ కరువైంది.

మండలంలోని నెల్లిపాక సహకార సంఘం పరిధిలో వరి పంట ఎక్కువ మోతాదులో పండిస్తారు. ఈ సహకార సంఘ పరిధిలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించి జిల్లాలోని మరి అంతర్ జిల్లాల్లో కొన్ని మిల్లర్లకు తరలించడానికి సహకార సంఘ పరిధిలో సరియైన సిబ్బంది లేక అనేక అవస్థలను పడుతున్న సమయంలో. ఈ ఏడాదిలో జిల్లా మండల అధికారులు పర్యవేక్షణ కరువైంది. కనీసం రైతుకి ముందస్తుగా వాతావరణ శాఖ అధికారులు కూడా ఎటువంటి హెచ్చరిక జారీ చేయకపోవడంతో పండించిన పంట చేతికి వస్తుందో రాదు అని రైతులు అగమ్య గోచరంగా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ, మార్కెటింగ్, సహకార సంఘ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే రైతుల ధాన్యాన్ని కళ్లాలలో నిలువ లేకుండా, నిబంధన సడలించి గన్ని బ్యాగ్స్, కాటాలు, ఇబ్బందులు లేకుండా మిల్లర్లకు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# అకాల వర్షాలకు అన్నదాతలు ఆందోళన







## కొనుగోలు కేంద్రాల్లో భారీగా నిలువ ఉన్న ధాన్యం రాసులు

## తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న ప్రభుత్వం

## ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అన్నదాతలు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) -** అకాల వర్షాలకు అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయానికి అకాల వర్షాలు అన్నదాతల పాలిట శాపంగా మారుతున్నాయి. మంగళవారం ఏర్పడ్డ తుఫాన్ ప్రభావంతో చంద్రుగొండ మండలంలో ఒక్కసారిగా ఓ మోస్తారు వర్షం కురిసింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులు, రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు, పాక్షికంగా తడిచాయి. ఒక్కసారిగా వర్షం కురవడంతో రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా చేసేందుకు నానా అవస్థలు పడ్డారు. ధాన్యం కేంద్రాల వద్ద పట్టాలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం రాశులపై కప్పె పట్టాల కోసం అన్నదాతలు పరుగులు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల పేరుతో ధాన్యం కొనుగోలును ఆలస్యం చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనికి తోడు తుపాను ప్రభావంతో, మరింత ఆందోళన గురవుతున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వక పోవడంతో వ్యవసాయానికి పెట్టుబడి అందక తమ భార్యల పుస్తెలను తాకట్టుపెట్టి అధిక వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పండించిన పంటలు నేడు అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఓవైపు ప్రభుత్వం నిబంధనలు, తేమశాతం పేరుతో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో రైతులు వడ్ల కల్లాల వద్ద నిద్రాహారాలు మానేసి రాత్రింబగలు కాపలాగా ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు విపత్తులు, తుఫానులు, రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాతావరణం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బాపిరాజు, చలమల ఆదినారాయణ, నరుకుల్ల వాసు, నరుకుల్ల రాఘవులు, మురళి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల ఆక్రమణతో ప్రజల అవస్థలు

## రహదారులపైనే వాహనాల పార్కింగ్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రాకపోకలు అనువుగా ఉండాల్సిన రహదారులను కొందరు ఆక్రమణతో ఇరుకుగా మారడంతో వాహదారులు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్ క్రాస్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. అదే కాక టేకులపల్లి మండల కేంద్రం కూడలి నుంచి కోయగూడెం ఓసీకి రోజు వందలాది బొగ్గు లారీలు తిరుగుతుంటాయి, ఈ క్రమంలో రోజు దుకాణాలకు, ఇతర అవసరాలకు వచ్చే ప్రజలకు, వాహదారులకు తీవ్ర అసౌకర్యనికి గురి అవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. బొగ్గు లారీలు వచ్చే క్రమంలో ఇరుకుగా ఏర్పాడి వాహనాలు వెళ్ళె పరిస్థితి లేకుండా పోతుందని, రహదారిపైనే నిత్యం ఆటోలు, వాహనాలు నిలుపడంతో ప్రయాణికులు సైతం రాకపోకలకు ఇబ్బందులు, జరుగుతున్నయని, భయందోళనకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇంటి యాజమానులు చిల్లర దుకాణాలు రోడ్లపైనే పెట్టించడంతో రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాల నిలుపడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 25 డిసెంబర్ 2024

# అంగన్వాడి టీచర్లు అంకితభావంతో పని చేయాలి!

**– కామేపల్లి సిడిపిఓఎన్ దయా మణి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి టీచర్లు అంకితభావంతో పనిచేయాలని పోషకాహారం పై మహిళలను చైతన్య పరచాలని ప్రీ స్కూల్ సమర్ధవంతంగా నిర్వహించాలని అంగన్వాడి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ముచ్చర్ల రైతు వేదికలో నిర్వహించిన సెక్టార్ స్థాయి సమావేశంలో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు విధి నిర్వహణ. సమయపాలన. పరిశుభ్రత. పౌష్టికాహారం పై అంగన్వాడి టీచర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు. కృష్ణకుమారి. లలితమ్మ. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొండపల్లి



**కల్లూరుడిసెంబర్24(సూర్య న్యూస్)**

మండల పరిధిలో పేరువంచ, ముగ్గ వెంకటాపురం గ్రామ ప్రజలకు సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండపల్లి శ్రీనివాస్ (వాసు) క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏసుక్రీస్తు జన్మించిన రోజు ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారని, ప్రేమ, కరుణకు ప్రతీకగా భావిస్తారని అన్నారు.

# 50 మంది ఫాస్టర్స్ కు బట్టలు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళవారం నాడు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అలవాలా కరుణాకర్ మరియు హెూప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఫాస్టర్స్ కు బట్టలను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణి చేసినారు. ఈ కార్యక్రమం లో హెూప్ మినిస్ట్రీస్ సంస్థ కమిటీ, ఎన్ సి సి సభ్యులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల





**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం ముస్తఫా నగర్ బేరాక చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మంగళవారం పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మి మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్ ముదిగొండ పీఏసీయస్ చైర్మన్ తుపాకుల యల్లగుండస్వామి సాదు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మధిర మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు










**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘన ంగా నిర్వహించారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను మున్సి పల్ చైర్ పర్సన్ మొండితోక లత కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిని ాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత, అన్ని వార్డుల కౌన్సిలర్లు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్ మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ చీరల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి





**సూర్య బ్యూరో/ నేలకొండపల్లి మేజర్ న్యూస్**

మండలంలోని రాయగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కు ముస్తాబవుతున్న గ్రామంలోని పలు చర్చిలను సందర్శించారు. కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నంబూరి నరేందర్, కోసూరి రాజాబాబు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అరెకట్ల గురవయ్య, తీగ రమణయ్య, బైరు లక్ష్మి నారాయణ, బోయిన గురవయ్య, సీత్యా నాయక్, సూరేపల్లి రవి, భూషయ్య, జంగం లక్ష్మి నారాయణ, అనంతు కాశయ్య, కట్టెకోల నాగార్జున, బాలాజీ, మరికంటి రమేష్, దుర్గ రెడ్డి, ఏటుకూరి చిన్న పుల్లయ్య, ఎనికె జానకి రామయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. తృటిలో తప్పిన పెను ప్రమాదం



**మధిర, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. కాగా, తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# క్రిస్టమస్ సందర్భంగా చర్చిలకి స్వీట్స్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు టౌన్,డిసెంబర్24(సూర్య న్యూస్) :**

క్రిస్టమస్ , నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలో నీ అన్ని చర్చిలకు, ప్రభుత్వ కార్యాలయాలకు స్వీట్స్ బాక్స్ పంపిణీ చేశారు. ముందుగ టి జి ఎమ్, బాప్టిస్ట్,సి ఎస్ ఐ,చర్చి పాస్టర్లు పి. ఏనోష్ కుమార్, టి.నిర్మల్ కుమార్, టి . సంజీవరావు, జి. జీవన్ కుమార్ , దయాకర్, బాల రాజు, డేవిడ్ రాజులకు స్వీట్స్ అందజేసి ప్రారంబించారు. కార్యక్రవంలో పలువురు బి అర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యానికి ఘన సన్మానం

**–సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గాంధీనగర్ రోడ్ నెంబర్ 6 కొమ్ము గురవయ్య–సల్మా దంపతుల కుమార్తె కొమ్ము ప్రణిత పరుగు పందాలలో జింక పిలవలె పరిగెత్తుతు ఈ మధ్యకాలంలో జరిగిన పరుగు పందాలు పోటీలలో రెండు వెండి పతాకములు , ఒకటి కాంస్య పతాకమును సాధించిన సందర్భంగా క్రిస్టమస్ పండుగ దినాన కొమ్ము ప్రణిత ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘనంగా సత్కరించి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. కొమ్ము ప్రణీత మొన్న జరిగిన లక్నో – ఉత్తరప్రదేశ్ గురు గోవింద్ రస్టేడియంలో 76వ జాతీయ స్కూల్ గేమ్స్ –2023 లో, 400 మీటర్ల పరుగు పందెం లో 59.00.95 సెకన్స్ లో రెండవ స్థానంలో ,600 మీటర్ల పరుగు పందెం లో 1.38 సెకన్స్ లో రెండవ స్థానం లో నిలిచి రెండు వెండి పతాకమును,200 మీటర్స్ పరుగు పందెంలో 26.67సెకన్స్ లో మూడవ స్థానంలో కాంస్య పతా కమును సాధించినది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రములో తెలంగాణా రాష్ట్రము యొక్క కీర్తిని చాటి చెప్పింది హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో శ్రీ సారంగపాని ( తెలంగాణా స్టేట్ జనరల్ సెక్రటరీ) వద్ద శిక్షణ తీసుకుంటున్నది కొమ్ము ప్రణీత భవిష్యత్ క్రీడా పోటిల్లో మరెన్నో పథకాలు సాధించాలి అని ప్రణిత ను ఆశీర్వదించి, వారి తల్లి తండ్రులకు శుభాకాంక్షలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేసినరు.

సూర్య www.suryaa.com
బుధవారం 25 డిసెంబర్ 2024

## జీళ్ళచెరువులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకొని కూసుమంచి మండలం జీళ్ళచె రువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని, అందరు సంతోషంగా ఉండాలని, అందర్ని యేసుప్రభు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు గోపగాని వీరబాబు, పెంద్ర వెంకన్న, గుమ్మడెల్లి బిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు పాస్టర్లు , భక్తులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని మంగళవారం సాయంత్రం సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయం ఆవరణలో ఉన్న ఆర్సీఎం చర్చి నందు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు చర్చి పాస్టర్ కు స్వీట్లు పంపిణీ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,చాంద్ పాషా ,అనిల్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన ఇరువురు విద్యార్థులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





గ్రామీణ ప్రాంతాలకు చెం దిన విద్యార్థులు కబడ్డీలో ప్రతిభ చూపారు. జిల్లా స్థా యిలో సత్తా చాటి... రాష్ట్ర స్థాయి జట్టు కు ఎంపిక య్యారు. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ ఎంపికల కోసం నిర్వహించిన పోటీలో మండలం కు చెందిన ఇరువురు చోటు సంపాధించారు. బాలికల జట్టు కు బైరవునిపల్లి గ్రామానికి చెందిన జీ.తేజ, బాలుర జట్టు లో బోదులబండ కు చెందిన జి.గోపి అనే విద్యార్థులు కబడ్డీ జట్టులో ఎంపికైయ్యారు. ఈ నెల 27 నుంచి 30 వరకు జనగామ జిల్లాలో జరిగే కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. నేలకొండపల్లి మండలం లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జట్టులో చోటు సాధించటం పట్ల పలువురు అభినందిం చారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ మానిక్ రావ్, మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు,పిఈటి సోడేపొంగు ప్రశాంతు తదితరులు ఆకాంక్షించారు.

## సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి : రామ్మూర్తి నాయక్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



ఈ నెల 26 వ తేదిన సీపీఐ శత జయంతి.ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అన్నారు. మంగళవారం సీపీఐ గైగోళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 26 వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నే వానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు. ఇది అజరామరమని, దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వారికి అండగా పోరాడుతూనే ఉంటుందని దీని కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీ పుట్టిన రోజును పండుగ దినంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జగన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు జిల్లా శంకర్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాండు రంగాచారి, బొడ్డు నవీన్, వెంకటయ్య, జిల్లా గురవయ్య, తేలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం

### – పరిశీలించిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఇందరమ్మ ఇళ్ల సర్వే పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో వేగంగా కొనసాగుతుంది. మండల పాడు పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించి ఆన్లైన్లో పొందుపరుస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఏఎంసీ డైరెక్టర్ పోతురాజు కిషోర్, గాయం రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదినారాయణ, వై సుబ్బారావు,తోట నాగేశ్వరావు, ఇందిరమ్మ ఇళ్ల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ల ఆశీస్సులతో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. మండలపాడు గ్రామంలో 720 మంది లబ్ధిదారులు ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్నారని త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయటం జరుగుత ుందని గ్రామ సెక్రెటరీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

## గ్రామీణ వైద్యులు ప్రభుత్వ ఆరోగ్య సేవలో భాగస్వాములు కావాలి.. వెంకటాచారి

### –ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి..

### –గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 24)గ్రామీణ ఆర్ యంపి వైద్యులు ప్రాథమిక వైద్యమే చేయాలి.ప్రభుత్వ ఆరోగ్య సేవా కార్యక్రమాలలో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి కోరారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని పరిధికి మించి వైద్యం చేయకూడదని సూచించారు.ఎవరికైనా తీవ్ర అనారోగ్యం ఉన్నచో సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి త్వరగా చికిత్స అందే విధంగా ఆర్ఎంపీలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అందించే ఆరోగ్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామీణ వైద్యుల పై ఉందన్నారు.గ్రామాలలో ఎంతోమంది పేదవర్గాల వారు ఉన్నారని వారందరికీ సేవా భావంతో వైద్య సేవలు అందించి రోగికి క్వాలిఫై డాక్టర్లకు వారధిగా మాత్రమే పని చేసి రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సలహాలు ఇవ్వాలన్నారు.ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలనుంచి ప్రజలు మన్నన లను పొందాలన్నారు.

## కత్తెర పురుగు పై అవగాహన అవసరం

### –మధిర ఏడీఏ స్వర్ణ చంద్ర

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మొక్కజొన్న పైరును ఆశించే కత్తెర పురుగుపై రైతుల అవగాహన ఉండి నివారణ చర్యలు చేపట్టాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు ఆయన వివరించారు. దాని నివారణకు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న సాగుచేసిన తరువా త తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పంటకు వాడాల్సిన మందులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-రఘునాథపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం మంత్రి, రఘునాథ పాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్. ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచి ంచారు. అవసరమైన విద్యుత్ పోల్స్



ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నా రు.కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి....

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ- సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోని 4740 గ్రామ పంచాయతీల్లో



మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు తెలిపారు.

# లక్ష్మీపురంలో అభివృద్ధి పనులు పరిశీలించిన: మల్లు భట్టి విక్రమార్క




**వైరాసూర్యమేజర్ న్యూస్::** వైరామండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూ టీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క పర్యటించారు స్వగ్రామంలోని శ్రీ రామలి ంగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ంలో పూజలు నిర్వహించారు అనంతరం అధికారులతో మాట్లాడారు అభివృద్ధి పనులను వేగవం తంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు బిల్డింగ్ నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్తులైన్లను వెంటనే మార్చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నూతి సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీల వెంకట నర్సిరెడ్డి దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ ఏదునూరు సీతారాములు పోదిలి హరినాథ్ వడ్డే నారాయణ పమ్మి అశోక్, పనితి శీను పలు శాఖల అధికారులు మండల నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బాంబు బ్లాస్టింగ్

**-ఓ చిన్నారికి గాయాలు**

**-దెబ్బ తిన్న గృహాలు, పైపు లైనులు**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** ఖమ్మం నడి బొడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండానే బాంబు బ్లాస్టింగ్ పెడుతున్న సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో గల 50 వ డివిజన్ రమణ గుట్ట ప్రాం తంలో మంగళవారం బాంబు బ్లాస్టింగ్ పెలి ఓ చిన్నారి ఉదయ్ కు గాయాలు అయిెన సంఘటన చోటు చేసుకుంది. చిన్నారికి ప్రస్తుతం వైద్య సేవలు పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా అదే ప్రాంతంలో ఉన్న పదుల సంఖ్యలో గృహాలపై రాళ్ళు పడటంతో దాల్ మియా తో పాటు అనేక గృహాలకు చెందిన రేకులు, పైపులు పగిలి పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదంతా అదే మరోవైపు 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ సంఘటన పట్ల అప్రమత్తమై తక్షణమే సంబంధించిన సంఘటనపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండానే నిత్యం బాంబు బ్లాస్టింగ్ పెడుతున్న సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయక పోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కోరారు.

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మిౖతంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని కోరం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణులతో మాట్లాడారు. ఆస్పత్రి డాక్టర్లు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుక న్నారు. ఒకవేళ రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుండి అనేకమంది ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని, వారికి సేవ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. అనంతరం డయాలసిస్ సెంటర్, ల్యాబ్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొంతమంది రోగులను పరామర్శించి అదే హాస్పిటల్లో డెలివరీ అయిన పరిదల నవీన్ పాప ప్రస్తుత పరిస్థితిని గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడుతూ రోగులకు మెం ‌గైన వైద్యం అందించాలని సూచించారు. రోగుల కుటుంబ సభ్యులకు నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. నియోజకవర్గ ప్రజల కష్టసు ఖాల్లో పాలుపంచుకుంటూ ఆరోగ్యాన్ని రక్షించడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, వారి ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ యం వో డాక్టర్ రామ్ నివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, కాకాటి భార్గవ్, మండల నాయకురాలు బానోత్ శారద, ఉల్లింగ సతీష్, బక్కతట్ల వెంకన్న, పందిళ్ళ వెంకటేశ్వర్లు, పరిదల నవీన్, రవి, పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా 30 చర్చ్‌లకు ప్రత్యేక కేక్‌లు పంపిణి

## -చేసిన స్నేహ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** నేడు క్రైస్తవ సోదర, సోదరీమణులు అతి పవిత్రంగా నిర్వహించుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల పరిధి లోని ఉన్న 30 చర్చిలకు మండల కాం గ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత, స్నేహ రత్న అవార్డు గ్రహీత గొల్ల పూడి వెంకటేశ్వరరావు ప్రత్యేక కేకులను తయారు చేయించి ఆయన అభిమాన నాయకుడు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖచిత్రం నమూనాలతో కేకులను తయారు చర్చ్ లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే క్రిస్మస్ పండుగను వారి కుటుంబాలతో ఆనందంగా జరుపుకోవాలని ఈ దిశలోనే ఏసుప్రభు కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన కోరారు. రానున్న రోజులలో ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని క్రిస్మస్ పవిత్ర రోజున ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థనలు చేయాలని ఆయన క్రైస్తవ సోదర సోదరీమణులకు కోరారు.

# 16వ డివిజన్‌లో ప్రత్యేక వైద్య శిబిరం





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం నగర 16వ డివిజన్ ధంసలాపురం కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాలనీ ప్రజలకు రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. చిరు వ్యాధులకు మందులను అందజేశారు. వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి సందర్శించి వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సేవలు అందజేయాలని కోరారు. ఆ తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ధంసలాపురం కాలనీ లోది సందర్శించి మున్నేరు వరదలు వచ్చి పాడైపోయిన పరికరాలు, రికార్డులు అన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ సైదులు డిపిఓ మేకల దుర్గ దంశలాపురం కాలనీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి డాక్టర్ విష్ణు సింగ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోలి రమాదేవి ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్స్ రాధా, సత్యనారాయణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో క్రిస్టమస్ వేడుకలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో, పశువుల పాకలో లోకరక్షకుని జననం...యావత్ ప్రపంచానికి శు భదినం.ఆ శుభదిన వేడుకను స్థానిక రెజోనెన్స్ స్కూల్‌లో చిన్నారుల సమక్షంలో కేక్ కట్‌చేసి క్రిస్టమస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. క్రిస్టమస్ చెట్టుతో, నక్షత్రాల కాంతులతో దేవదూతల వేషధారణలతో చిన్నారులు ప్రాంగణమంత క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంక రించారు. కొందరు చిన్నారులు క్రిస్టమస్ తాత వేషధా రణలో బహుమతులను తోటి స్నేహితులకు పంచారు. ప్రపంచ దేశాలకు శాంతి సందేశం ఇచ్చిన క్రీస్తు వేషధా రణతో కొందరు చిన్నారులు అలరించారు. పలు క్రిస్టవ ‌స్ గేయాలను చిన్నారులు ఆలపించారు. ఈ సందర ‌్భంగా డ్కరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, క్రిస్టవ ‌స్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగని, సర్వమతాల పట్ల అవగాహన కలిగిఉండాలని మరియు శాంతి, క్షమాగుణం, కరుణ వంటి యేసుక్రీస్తు ఇచ్చిన సందేశాలను ప్రతి మనిషి తన జీవితంలో అలవర్చుకోవాలని, శత్రువులను సహితం ప్రేమించాలని విద్యార్థులకు సందేశమిస్తూ, అందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్కరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, మాట్లాడుతూ సర్వ మతాలను ఆదరించడమే మానవత్వమని తెలియజేస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులను అభినందించి, ఆశీర్వదిస్తూ అందరికి క్రిస్టమస్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పీసా గ్రామ సభలు ముఖ్యం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండల వ్యాప్తంగా ఉన్న 10 పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం పీసా దినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రత్యే క అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు కార్యదర్శులు ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా అధికారులు పీసా దినోత్సవ ప్రాముఖ్యత, గ్రామ సభ పై అవగాహన కల్పించారు. ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పీసా గ్రామ సభలు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ వాకర్ విమల ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

## -జక్కుల శంకర్ (సిఐ)ని సన్మానించిన వాకర్స్.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** సీనియర్ వాకర్ ప్రభుత్వ ఉద్యోగిని విమల ఆధ్వర్యంలో ఇల్లందు జే కే బ్లాక్ డైమండ్ గ్రౌండ్లో మంగళవారం సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి వాకర్స్ కు పంచారు. టి స్నాక్స్ అందించారు. అనంతరం ఖమ్మంలో పనిచేస్తున్న ఇల్లందుకు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జక్కుల శంకరును సన్మానిం చారు. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు రాకం శ్యాంబాబు మాట్లాడుతూ ఆరోగ్యంగా లేని వారు ఏ పని చేయలేరని, మరణించేంతవరకు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ గ్రౌండ్ కు వచ్చి నడకతో పాటు ఆసనాలు వేసి ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. సోషల్ వర్కర్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సీనియర్ వాకర్ విమల ప్రతి సంవత్సరం జెకె బ్లాక్ డైమండ్ గ్రౌండ్లో సెమీ క్రిస్టమస్ వేడుకలను వాకర్సు మధ్యలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆమెకి ఆయుర్ ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ ఏసుప్రభు దీవెనలు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లందు మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి పాల్గొన్నారు.

# పోలీసు అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** హత్య కేసులో ఆరుగురు నిందు తులకు జీవిత ఖైదు శిక్ష, మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందిగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు. 2019 సెప్టెంబర్ 10న రాజకీయ వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శ్రీనివాస్ ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఇన్స్‌పెక్టర్ టి.రవికుమార్ , ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా, ప్రస్తుత సిఐ ముత్తిలింగం, ఎస్సై కే వెంకటేష్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ గిరి, హోంగార్డు సురేష్ బాబు లను అభినందించారు.

# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**-రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం**
**-రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం**
**-రెవెన్యూ చరిత్రలో భూ భారతి ఓ మైలురాయిగా కితాబు**
**-సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, తదితరుల అండతోనే తాము విజయం సాధించామన్న గరికె**
**-ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు, పలువురు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టింది అన్నారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర సీసీఎల్ఏ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్ పర్ట్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చి రెడ్డి, కృషి ఫలితంగా డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరఫున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

**-రెవెన్యూ చరిత్రలో భారతి చట్టం 2024 ఒక వరం..**

గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు ఈ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలు స్థానికంగా వేగవంతంగా న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేసే విధంగా చట్టంలో రూపకల్పన చేయటం అట్లాగే ఆప్షన్ విధానం మండల డివిజన్ జిల్లా స్థాయిలలో అవకాశం కల్పించడంతోటే దళిత, గిరిజన, సన్న కారు, చిన్న కారు మధ్యతరగతి, రైతులకు ఎంతో వెసులుబాటును కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు. రీ డిప్లయ్మెంట్ ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బలవంతపు సర్దుబాటు ద్వారా అర్ధరాత్రి వేళ లాటరీ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగుల సిసిఏ రూల్స్, ఫండమెంటల్ రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న గత ప్రభుత్వ నిర్ణయం వలన వీఆర్ఓ లందరూ పూర్వపు సర్వీసులు పూర్తిగా కోల్పోయారనీ, పే ప్రొటెక్షన్ కోల్పోయారు, పదోన్నతులు కోల్పోయారనీ




డి గ్రేట్ చేయబడి అటెండర్లుగా, కామాటిగా, వంట కుక్కు, స్వీపర్లుగా, మహిళా జీపు డ్రైవర్గా, వార్డు అధికారిగా ఇలా అవమానింపబడి సమాజంలో మానవ హక్కులు కోల్పోయామని అన్నారు. ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జిసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు విఆర్వోలు అకాల మరణం చెందటం చింతించదగిన అంశంగా భావిస్తున్నామని వారు తెలిపారు. గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి కి, రెవెన్యూ మినిస్టర్ , ఉప ముఖ్యమంత్రి కు అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు. నేటి ఆప్షన్ లో గత సర్వీస్ పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కలిగిస్తున్నదన్నారు. తప్పకుండా నేటి ప్రభుత్వం వీఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని ముఖ్యమంత్రి , రెవిన్యూ శాఖ మంత్రు లను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చీమల నాగేంద్రబాబు,బంక కృష్ణ, షేక్ జానీ మియా, వజ్జ రామారావు, చర్ల శ్రీనివాస్, ధరావత్ భాస్కర్, కిషోర్, నెల్లూరు లవన్ కుమార్, బంక భాస్కర్, శ్రీ వాణి, మల్లీశ్వరి, వాంకుడోత్ వెంకన్న, వస్త్రం ధన్నూరి బాలరాజు, చిట్టి మల్ల నాగేశ్వరరావు, షేక్ నాగుల మీరా మరియు వందమంది పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి
## -ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో బడుగు బలహీన






వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ,తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ హనుమంత రావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, మాజీ ఎంపీపీ జే లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ,ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య, డి రామకృష్ణ, బి నరసింహ నాయక్, శీలం పుల్లయ్య పాల్గొన్నారు.

# మండలంలో కొత్తగా మరో గ్రామపంచాయతీ!




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కొత్త గ్రామ పంచాయతీల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మండలంలోని గోవింద్రాల గ్రామపంచాయతీ గ్రామసభ నిర్వహించి గోవింద్రాల బంజార ను కొత్త జిపిగా ఏర్పాటు చేయుటానికి గ్రామ సభ ద్వారా మంగళవారం ఆమోదించారు. కొత్త పంచాయతీ ఏర్పాటు కోసం గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం చేయటం పట్ల గ్రామ ప్రజలందరు హర్షం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం నూతన పంచాయతీలు ఏర్పాటు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞత లు తెలిపారు.గ్రామ సభలో ధన్యవాదతీర్మానాన్ని ఆమోదించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లాకవత్ సునీత. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, నరసింహ చారి, సైదులు, సలీం, భాను. ఎస్కే కాసిం. ఇమామ్. వంగూరు శ్రీను. గోపి సత్యనారాయణ. ఏం బావ్ సింగ్. హతిరామ్.బి రాములు.తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్ బాక్స్‌లు పంపిణీ

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 24 :**
సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల అధికారులకు మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు క్రిస్మస్ , సంక్రాంతి పండుగ సందర్భంగా స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు లక్కినేని రఘు, మండల బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ , దేవరపల్లి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, షేక్ కమ్లి, సరాబు వెంకటేశ్వరావు, మేకల కృష్ణ, సిహెచ్ కిరణ్ కుమార్, సయ్యద్ రావుఫ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తాం

## -29 కేంద్రాల నుంచి 2 లక్షల క్వింటాలు సేకరించాం, -డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందనవసరం లేదని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం సందర్శించారు.అక్కడ ఉన్న రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నిర్వహాకులతో మాట్లాడారు...రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...జిల్లాలోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 29 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కేంద్రాల ద్వారా దాదాపు 2 లక్షల క్వింటాల ధాన్యం ను కొనుగోలు చేసినట్లు తెలిపారు.విక్రయించిన ప్రతీ రైతులకు మదతు ధర తో పాటు బోనస్ కూడా వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు.రైతుల వద్ద ఇక ధాన్యం లేదు అని రైతులు చెప్పే వరకు కొనుగోలు కేంద్రాల ఉంటాయని అన్నారు.ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వస్తున్న సందర్భంగా దాన్ని తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన పట్టాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.రైతుల సంక్షేమమే



డీసీఎంఎస్ లక్ష్యం అని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కె సందీప్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సొసైటీ చైర్మన్ లు గుడవల్లి రాంబ్రహ్మం,అనంత కాశయ్య,సొసైటీ సీఈఓ లు కే నాగేశ్వరరావు,జగదీష్ మార్కెట్ కార్యదర్శి నాగేశ్వరి, సూపర్వైజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన: శీలం వెంకట నర్సిరెడ్డి

**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**



వైరా మండలం గరికపాడు గ్రామం నందు వైరా శాసనస భ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో 64:00 లక్షల సిసి రోడ్ అభివృద్ధి పనులకు మంగళవార ముశంకుస్థాపన చేసుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు గ్రామ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమములో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, బోళ్ళ గంగారావు,పల్లపు కొండలు, పమ్మి అశోక్, శీలం సురేందర్ రెడ్డి, గడుపుడి రామకృష్ణ, గోసు రాధాకృష్ణ, రేమల్లె దావీదు, ఐలూరి కృష్ణారెడ్డి, అంబటి కృష్ణారెడ్డి, తెళ్ళురి విజయరావు, ఏలూరి చెన్నయ్య, మాగంటి వెంకటస్వామి, శీలం ఆదినారాయణ రెడ్డి, మాగంటి తిరుపతిరావు, గ్రామ సెక్రెటరీ సురేష్ బాబు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాళ్ళురి రాంబాబు, గోసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ విధానపత్రమును వెంటనే ఉపసంహరించాలి



**:-బాణాలశ్రీను డిమాండ్**

**వైరాసూర్యమేజర్ న్యూస్ :ః**

రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాస రావు కేంద్ర విడుదల చేసిన వ్యవసాయ విధాన పత్రం ను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర విడుదల చేసిన వ్యవసాయ విధాన పత్రం రైతులకు నష్టపరిచే విధంగా ఉందని దీన్ని వెంటనే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గతంలో కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం మూడు సంవత్సరాల పాటు పోరాటాలు చేసి వాటిని రద్దు చేసే వరకు ఉద్యమం చేసిన మూలంగానే కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని అన్నారు. మళ్లీ పేర్లు మార్చి ముసాయిదా పత్రం పేరుతో రైతులకు నష్టం జరిగే విధంగా ముసాయిదా పత్రాన్ని తీసుకొచ్చిందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధానాలను వ్యవసాయ రంగంలో తీసుకొస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ కిసాన్ మచ్చ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చాయని అన్నారు. ఆ పిలుపులో బాగానే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ ముసాయిదా పత్రాన్ని వెంటనే ఉపశమనం చాలని ఈ నిరసన కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. వెనక్కి తీసుకోపోనట్లయితే రైతులు ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాగంటి తిరుమలరావు, రైతులు కొరకొప్పు నాగేష్ ,ముత్తమాల జయరాజు,బాణాలు వెంకటేశ్వర్లు బాణాల భద్రయ్య, షేక్ మనసూర్, అలీ షేక్ బాబు చంగల నాగేష్ బరిగల పేరయ్య,బాణాల నవీన్, బాణాలు వంశీ. షేక్ ఆదాం.తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం సాయంత్రం సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయం ఆవరణలో ఉన్న ఆర్సీఎం చర్చి నందు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు చర్చి పాస్టర్ కు స్వీట్లు పంపిణీ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,చాంద్ పాషా ,అనిల్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే యుద్ధప్రాతీపధికన పూర్తి చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని మంగాపురంతండా, నాచేపల్లి,బైరవునిపల్లి గ్రామాలలో మంగళవారం సర్వే ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు గ్రామాలలో సర్వే లో పాల్గొని స్వయంగా లబ్దిదారుల తో మాట్లాడారు...సర్వేలోని అంశాల ను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు స్వయంగా తీసి సిబ్బంది కి సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ లబ్దిదారుల సర్వే బుధవారం తో ముగుస్తున్నందున్న దరఖాస్తుదారులు అంతా సర్వే కు సహకరించాలని సూచించారు.సర్వే బృందం ప్రతీ.ఒక్కరికి ముందుగానే సమాచారం అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.ఆయా పంచాయతీ కార్యదర్శులు. ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దైవ జనుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని నామ పేర్కొన్నారు. తన ప్రాణ త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని, ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించారని ఆయన గుర్తుచేశారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ విలువలు ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు.

# గిరిబాబు మాతృమూర్తి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వైరా నియోజకవర్గానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలుపుతూ మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ గిరిబాబు కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జీళ్ళచెరువులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని, అందరు సంతోషంగా ఉండాలని, అందర్ని యేసుప్రభు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు గోపగాని వీరబాబు, పెండ్ర వెంకన్న, గుమ్మడెల్లి బిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు పాస్టర్లు , భక్తులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ విదానపత్రమును వెంటనే ఉపసంహరించాలి

**-రైతుల పంటల్ని దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం**

**-రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వ కుట్ర**

**-పంటల మద్దతు ధర, రైతాంగ హక్కులకై జరిగే ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి**

**-రైతు సంఘం ఆధ్వర్యంలో  వైరా రింగ్ రోడ్డు సెంటర్లో నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీ పత్రాల దగ్ధం**

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మంగళవారం   సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం)  పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం  జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశమని తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చావు తప్పి కళ్ళు లొట్టబోయిన రీతిన ప్రజలు తీర్పునిచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోకపోగా మరింత పదును పెట్టి దేశ వ్యవసాయాన్ని, రైతులను సంక్షోభంలోకి నెట్టే విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నదని కనీస మద్దతు ధర చట్టానికి హామీ ఇచ్చి నేటికీ అమలుకు పూనుకోకపోవడం సిగ్గుచేటని ఈ తరుణంలో గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమం ప్రారంభమైందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎస్కేయం జాతీయ నాయకుడు జగత్ సింగ్ దలైవాల 29 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ




కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకి స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలని లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, పంజాబీ సరిహద్దుల్లో రైతుల పోరాటంపై అనిచివేతను ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం నాయకులు  కురుగుంట్ల శ్రీనివాసరావు  ,  పైడిపల్లి సాంబశివరావు,యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, మల్లెంపాటి ప్రసాద్, వడ్లమూడి మధు. వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ఉద్దేశం

**- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలతో తేటతెల్లం**

**-రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం ఎక్కి అదే రాజ్యాంగ కర్త ను అవహేళన**

**-అమిత్ షా రాజీనామా కోరడం నైతిక హక్కు, -తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

**-అమిత్ షా వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయి**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని తెలంగాణ  రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం  జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బిజెపి భావిస్తుంది అని  గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారని ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంట్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కోరుతున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించినటువంటి ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన కలుగుతుందంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావికృషిని గుర్తించి అందరూ నివాళులర్పిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు బలహీన వర్గాలు గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించినదని అన్నారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అమిత్ షా వాక్యాలు భారతదేశ అన్ని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నాయని బిజెపి నీచ సంస్కృతికి తెర లేపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ పునరాలోచించుకోవాలి అని అంబేద్కర్ పై అణిచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టరు కు మేమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ ఎన్ టి యు సి, మహిళా,సేవాదళ్ ,ఎస్సీ సెల్ , కిసాన్ సెల్, కాంగ్రెస్ ఓబీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్  ఏ . ఐ.సి.సి.ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జడ్పీ సెంటర్ నందు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్  విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న  డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు    మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ , ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు  రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ నగర కాంగ్రెస్ కమిటి కార్య నిర్వాహక అధ్యక్షులునాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ.ఎన్.టి.యు.సి ,మహిళా,సేవాదళ్, ఎస్సి సెల్,కిసాన్ కాంగ్రెస్, ఓ .బి.సి.సెల్,మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్,బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ గార్లు, రాష్ట్ర ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు






వడ్డేబోయిన నరసింహరావు, హారికా నాయుడు, బి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, వేజెండ్ల సాయి ,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మి వెంకన్న,మిక్కిలినేని మంజులనరెందర్,ఎం.డి ముస్తఫారఫేధాభేగం, కొప్పెర సరితఉపేందర్, పల్లెబోయిన భారతి చంద్రం, రాపర్తి శరత్, పాలెపు విజయవెంక న్న,పైడిపల్లి రోహిణిసత్యనారాయణ,మందడపు లక్ష్మి మనోహర్,పాక ాలపాటి విజయనిర్మలశేషగిరి, షేక్ జాన్ భి మీరా, రావూరి సైదుబాబు గార్లు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,చల్లా ప్రతిభరెడ్డి,లక్ష్మి, షేక్ నసీమ,అనిల్, దొడ్డ ప్రవీణ్,ఏలూరి రవి,బాణాల లక్ష్మణ్,నరాల నరేష్, గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,సంపటం అరసింహారావు,సాదే శంకర్, తూములూరి లక్ష్మినరసింహ రావు,కల్వకుంట్ల గోపాల్, గడ్డికొప్పుల ఆనందరావు,ఎం.డి. వై పాషా, కందుల శ్రీను, కొలిపొంగు రమేష్,మరియు ఇతర కార్పొరేటర్లు , జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,ఖమ్మం నగర డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత కోయల రాములు మృతి..

## -కోయల రాములు మృతికి నివాళులర్పించిన..సీపీఎం నేత అన్నవరపు కనకయ్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి డిసెంబర్24) మండలం సిపిఐ(ఎం)సభ్యుడు ఆర్టీసీ యూనియన్(సీఐటీయు)నాయకుడిగా పనిచేస్తున్న కోయల రాములు (58) ఖమ్మం హాస్పటల్ మంగళవారం మృతి చెందాడు. కారేపల్లి మండలం మాదారం చెందిన కోయల రాములు ఆర్టీసీ ఉద్యోగ రీత్యా మణుగూరులో స్థిరపడ్డారు. కోయల రాములు మృతదేహాన్ని మాదారంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సందర్శించి మృతదేహం పై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ కోయల రాములు మృతి ఆయన కుటుంబానికే కాక కార్మిక ఉద్యమానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు ప్రాంతంలో సిపిఐ(ఎం) , ఆర్టీసీ ఎస్.డబ్ల్యు.ఎఫ్ (సిఐటియు) యూనియన్ పెరుగుదలకు ఎనలేని కృషి చేశారన్నారు .తుది శ్వాస వరకు ఉద్యమ అభివృద్ధికి పనిచేసిన నికార్సైన కమ్యూనిస్టు కోయల రాములు సేవలు మరువలేనివని తెలిపారు.రాములు కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర నాయకులు మధు, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు.ఎస్ఏ నబి, మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు కొడిశాల రామారావు, వేటుకూరి నాగేశ్వరరావు,పిట్టల నాగమణి, తుమ్మెజు రామ్మూర్తి,బాగం వెంకటఅప్పారావు,ఎండి అబ్బాస్, సాంబశివరావు,పద్మ,సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

---

# యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

## - మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ :- సూర్య మేజర్ న్యూస్**



వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించే ఒదుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

---

# గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుంది

## -మీ గుర్తింపు కోసం కృషి చేస్తా

## -గ్రామాలలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి సేవలు మరువలేనివి

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు అన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామీణ వైద్యులు ఖమ్మంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత నెలలో మీరు నాకు వినతిపత్రం ఇచ్చినప్పుడే నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు గ్రామీణ వైద్యుల గురించి చెప్పడం జరిగిందన్నారు . ముఖ్యమంత్రి కూడా మీ పట్ల సానుకూలంగా ఉన్నారని చెప్పారు.. వచ్చే అసెంబ్లీ సమావేశంలో తప్పకుండా ముఖ్యమంత్రి నూతన సంవత్సరం కానుకగా మీకు తీపికబురు చెప్తారని మీరంతా ధైర్యంగా ఉండి ప్రజలకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ మంత్రి సూచించారు. మంత్రి చెప్పిన మాటకు తప్పకుండా కట్టుబడి మా పరిధిలో వైద్యం అందిస్తామని జిల్లా అధ్యక్షులు మంత్రి తుమ్మలకు చెప్పడం జరిగింది. మా సమస్యను తీర్చమని, మాపై దాడులు నిలిపివేసే మాకు గుర్తింపును ఇవ్వాలని కోరగా మంత్రి స్పందించి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కందాళ...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవుల ందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని చెప్పారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం%- %త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని కందాళ చెప్పారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ,ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. ఇవీ జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలని కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.

# వితంతువులకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

## - యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక అంబేద్కర్ నగర్ లో క్రిస్మస్ పండగ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు వితంతువులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేసినరు. ఈ కార్యక్రమంలో కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, చల్లగుల్ల నరసింహారావు ,చల్లగుండ్ల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల కొర్లబోడు తండాలో సి.సి రోడ్లకు శంకుస్థాపన

## -భూక్య చిన్నయ్య నాయక్

## -మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 24 రఘునాథపాలెం మండలం కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో 16 లక్షల మూడు అంతర్గత సిసి రోడ్లకు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది ఈకార్యక్రమానికి భూక్య చిన్నయ్య నాయక్ అధ్యక్షతన రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ వారి ఊర్లో ఉన్న సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది మంత్రి వెంటనే తగు డిపార్ట్మెంట్ వాళ్లను పిలిపించి చెప్పిన సమస్యకు పరిష్కారం చూపారు ఈ పరిష్కారం పట్ల కొర్లబోడు తండా గ్రామవాసులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో బాణోత్ భీంల, ధరవత్ భద్రు, భూక్యా పుల్యా, భూక్యా రాంకు,భూక్యా వెంగల్,దారవత్ క్రిష్ణ, ధరవత్ రవి, భూక్యా భాస్కర్,భూక్యా మల్సూర్, బాణోత్ నరేష్,భూక్యా చంద్రశేఖర్, బాణోత్ రామారావు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్




కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- వినియోగదారుల హక్కులను కాపాడాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో చట్టం అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్ లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి వాటిని హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని, వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘురామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలి




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు మండలంలోని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) .ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రెండు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ఆర్టిసి బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించారు. పి వై ఎల్ ఇల్లందు మండల కమిటీ అధ్యక్షుడు ఇస్లావత్ కోటేష్ నాయకులు అధ్యక్షత వహించగా మాస్ లైన్ సిపిఐ ఎంఎల్ ( ప్రజాపందా) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) జిల్లా అధ్యక్షుడు ధరావత్ దేవా లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సరైన పరిపాలన అందించడం లేదని , కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని వాగ్దానం చేసి గద్దెనెక్కిన తర్వాత చేసిన వాగ్దానం తుంగలో తొక్కుతున్నాడు. ఉన్న బస్సులను రద్దుచేసి డొక్కు బస్సులను తిప్పుతున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. వెనకటోళ్ల తోవల నడుస్తే గత పాలకులకు బుద్ధి చెప్పినట్టు మహిళ లోకం ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బుద్ధి చెబుతారని అన్నారు. మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యాలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో మసి వాగు,మాణిక్యారం, ఎల్లాపురం ఎల్లాపురం తండా, తుంట బాలు తండా, లక్ష్మీనారాయణ తండా, బోయి తండా, నుంచిసర్వే తండా, వరకు కొమరారం, పోచారం, అమర్ సింగ్ తండా, నుంచి పోలారం వరకు కొమరారం, పోచారం, రేగుల గూడెం నుంచి సేటుపల్లి వరకు బస్సులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీలమహిళా సంఘం (పి ఓడబ్ల్యు ) నాయకురాలు కోరం ముత్తక్క,యమునా, సుశీల ఇస్లావత్ బుజ్జి, బానోతు రామీ, అజ్మీరా సిరి, అజ్మీరా సుగుణ, ఇస్లావత్ శారద ,బానోతు , బొల్లం సుభద్ర, గడ్డం ఉపేంద్ర, బుజ్జి, ఈసం భద్రమ్మ,జోగ జయ, పూనం ఎర్రమ్మ, శ్రీలత, సిపిఐ ఎంఎల్ (ప్రజా పందా)మాస్ లైన్ మండల నాయకులు వాంకుడోత్ శంకర్ బుర్ర వెంకన్న , బుర్ర రాఘవులు, బుర్ర లక్ష్మయ్య, చందావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)-** ఈ నెల 28న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు జే.సీతారామయ్య, తుపాకుల నాగేశ్వరరావులు మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రచయితలను, మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. ఈ నేపథ్యంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు ఈనెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్తి సత్యం, ఎస్కే ఉమర్, కొక్కు సారంగపాణి,ఎండీ.రాసుద్దీన్ పొడుగు నరసింహారావు, పరిశిక రవి, కుంజ కృష్ణ, తోడేటి నాగేశ్వరరావు, చింత ఉదయ్, పూనం రంగన్న, బచ్చలి సారన్న, బట్టు ప్రసాద్, కల్తి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రమేష్, వెంకటక్క, రేళ్ళ నాగలక్ష్మి, సూర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు,హార్జ్య, వాంకుడోత్ మోతిలాల్, వాంకుడోత్ శ్రీను, బానోతు సంతు, మాలు తదితరులు పాల్గొన్నా

# పెనుగడప గ్రామాన్ని దత్తత తీసుకోనున్న సింగరేణి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్ )-** సింగరేణి ప్రభావిత ప్రాంతంగా ఉన్న చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామాన్ని సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకుంటుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం బలరాం పేర్కొన్నారు. సోమవారం పెనగడప గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల వల్ల ఆ గ్రామంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభావతి గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పెనుగడప గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే సి అండ్ ఎం డి బలరాం ఆ గ్రామంలోని పాఠశాలలో అదే గ్రామంలోని ప్రజల సమక్షంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చా నాగరాజు, ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, మాజీ ఎంపీటీసీ నాగమణి తో పాటు మాజీ సర్పంచులు, బుడిగం మల్లయ్య, ఎర్రబాబు, రజాక్, కరుణాకర్, ఎం వెంకటేశ్వర్లు, సంతోష్,ఇతర ప్రజలు ఆ గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను బలరాం దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.



# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

## కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే






**చంద్రు గొండ/ అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రు గొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో, చంద్రుగొండ రైతు వేదికలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని క్రైస్తవ సోదరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు ప్రపంచ శాంతిని కోరుకున్నారని వారి శాంతి మార్గంలోనే నేడు అందరూ కులాలు వేరైనా మతాలు వేరైనా సోదర భావంతో ముందుకెళ్తున్న గొప్ప దేశం భారతదేశం అన్నారు. ఇలాంటి దేశంలో పుట్టడం మనందరికీ గొప్ప వరం అన్నారు. అలాగే తనను గెలిపించేందుకు క్రైస్తవులు కూడా ఎనలేని కృషి చేశారన్నారు. తన పట్ల కాంగ్రెస్ పార్టీ పట్ల మీకున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ 32 వేల రూపాయల రెండు చెక్కులను ఆయా మండ లాల పాస్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అన్నపురెడ్డిపల్లి ఇంచార్జ్ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, ఉమ్మడి మండలాల నాయకులు వనమా గిందీ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, సంకా శంకర్, తుమ్మ లపల్లి సురేష్, నల్లమోతు రమణ, గాదె శివప్రసాద్, ఉప్పతల ఏడుకొండలు, వివిధ చర్చిల ఫాదర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## కేజీబివి టీచర్ల సమస్యలు పరిష్కరించి టీచర్లను విధుల్లోకి తీసుకు రావాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీబీవీ ముందు విద్యార్థినీల ఆందోళన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కస్తూర్బా గాంధీ హాస్టల్లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించి వారిని వెంటనే వీధిలోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు దిగడంతో కేజీబివి లో విద్యాను బోధించేవారు కరువయ్యారని అన్నారు. చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. కేజీబీవీ లో పనిచేసే డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు భోజనం సరిగా లేక విద్యార్థునీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత 14 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టేకులపల్లి నాయకులు బాదావత్ ఉదయ్, సింధు, మౌనిక, సుధ, ప్రవల్లిక, మధు, కల్యాణి, ,విద్యార్థినీలు విద్యార్థుల పాల్గొన్నారు.

## ఓణీల ఫంక్షన్‌లో చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పైడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ముత్యాలపాడు గ్రామంలో మంగళవారం జరిగిన తాటి లక్ష్మణ్ రాజమ్మ దంపతుల కుమార్తె ఓణీల వేడుకలు జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మండల మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతో మంచి పరిచయాలు ఉన్నా మాజీ జెడ్పిటిసి పైడికి వేడుకలో అడుగడుగున ఆయన పరిచయస్తులు ఆయనను గౌరవ అభిమానులతో పలకరిస్తూ ఆయనను అలిగినం చేసుకున్నారు.ఈ వేడుకలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు మాజీ సర్పంచ్ కుంద నాగమణి,రాంబాబు, వెంకటేశ్వరరావు, రాజారావు, పామర్తి గోపి,తాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 1104 జెన్కో రాష్ట్రస్థాయి కమిటీ సింహ భాగంలో కేటీపీ ఎస్ 5,6 దశల నాయకులు




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** హైదరాబాద్ లో ఇటీవల టిఈఈ 1104 యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అన్ని థర్మల్ మరియు హైడల్ ప్రాంతాల నుండి జెన్కో రాష్ట్ర కమిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు రీజినల్ బాడీలు ఆమోదంతో పంపిన నాయకుల పేర్లను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సుధీర్ పర్యవేక్షణలో జెన్కో కంపెనీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.కోటేశ్వరరావు– వి.దుర్గా అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం .యాసయ్య, అడిషనల్ సెక్రెటరీ ఏ .కుశలవ రెడ్డి లు జెన్కో కంపెనీ పూర్తిస్థాయి కమిటీని హాజరైన నాయకుల ఆమోదంతో ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీకి సంబంధించిన ఉత్తర్వులను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు జన్కో నాయకత్వానికి అందజేశారు.ఈ ఉత్తర్వులను అనుసరించి నూతన కమిటీలోకి 5 6 దశల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారిలో ఉపాధ్యక్షులుగా వై టి ఎం కె.రాజు, బి.నరేందర్ అసిస్టెంట్ సెక్రటరీలుగా పి.రాము, ఏ .నవీన్, ఎం .బిచ్చ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జి.గణపతి జి.శివకుమార్ యాదవ్ లు పదవులు దక్కించుకున్నారు.

# సిఆర్టిల సమ్మెను విరమింప చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకత్వాన్ని, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిల సంఘం రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ఓగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ కు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమొరండం అందజేసారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి, బి.రమేష్ జిల్లా కలెక్టరేట్ దగ్గరలోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి లు శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురవుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారు చేస్తున్న నిరవధిక సమ్మెను విరమింపజేసి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాపరంగా నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ, ఐటీడీఏ సిఆర్టి లను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్సి 2020 ప్రకారం మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని,పెండింగ్ జీతాలు అన్నింటిని వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని,రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,మరణించిన సిఆర్టి లకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,వారి సర్వీసుకు వెయిటేజీ ఇవ్వాలని వారు కోరారు. వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ధర్నాలో జిల్లాలోని ఎస్.ఎస్.ఏ ఉద్యోగులు, ట్రైబల్ వెల్ఫేర్ సి.ఆర్.టిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి.చెన్నారావు, డి.సుధాకర్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు మరియు సిఆర్టి లు ఆనంద్,పార్వతి,భాస్కరరావు, లక్ష్మినర్సు పాల్గొన్నారు.

## గ్రామంలో ఉన్న ఇండ్లకు ఇంటి నెంబర్లను మంజూరు చేయండి





### ఇంటి నెంబర్లు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందటం లేదు

### పేసా గ్రామసభలో అధికారులను కోరిన గ్రామస్తులు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నో ఏండ్ల క్రితం గ్రామంలో ఇండ్లు కట్టుకొని అందులోనే నివాసం ఉంటున్నామని అయినా కూడా తమకు ఇప్పటివరకు ఇంటి నెంబర్లను కేటాయించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. తమకు ఇప్పటికైనా ఇంటి నెంబర్లు కేటాయించాలని గ్రామ సభ సాక్షిగా అధికారులను మండల ప్రజలు వేడుకున్నారు. పేసా చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో పేస గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ ప్రారంభానికి ముందు సోమవారం మృతి చెందిన చంద్రుగొండ మాజీ పదో వార్డు సభ్యుడు నల్గొండ నాగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అధికారులు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలనే లక్ష్యంతో పెసా చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా పేసా చట్టాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో కట్టిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో తీవ్ర ఎదుర్కొంటున్నామన్నారు. ఇంటి నెంబర్ లేకపోవడంతో కరెంటు మీటర్లు, ప్రభుత్వ పథకాలు, పొందలేకపోతున్నామన్నారు. తమకు ఇంటి నెంబర్లు కేటాయించడం ద్వారా ప్రతి సంవత్సరం పంచాయతీకి వచ్చే ఇంటి పన్నుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. కావున గ్రామంలో ఉన్న ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి జి రాజేందర్, మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, పంచాయతీ గుమస్తా సారయ్య, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డబ్ల్యూసిఆర్‌పి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

### వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి...

### వస్తువు ఎక్స్పైరీ డేట్, క్వాలిటీ, క్వాంటిటినీ చెక్ చేసుకోవాలి

### డబ్ల్యూసిఆర్‌పి జాయింట్ సెక్రెటరీ పూదరి శ్యామ్ కుమార్



**లక్ష్మిదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా బిల్లు కానీ కొన్న రసీదు కానీ తీసుకోవాలని, వస్తువు కొనేటప్పుడు కచ్చితంగా ఎక్స్పైరీ డేట్, క్వాలిటీ, క్వాంటిటినీ చెక్ చేసుకోవాలని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్(డబ్ల్యూసిఆర్‌పి) సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ పూదరి శ్యామ్ కుమార్ అన్నారు. మంగళవారం లక్ష్మిదేవిపల్లిలో డబ్ల్యూ డబ్ల్యూ సిఆర్‌పి ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా వినియోగదా రులకు జాతీయ వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఒక నిర్దిష్ట థీమ్‌తో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24వ తేదీని జాతీయ వినియోగదారుల దినోత్సవంగా పాటిస్తారని, వినియోగదారుల రక్షణ చట్టం 1986 (కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ 2019 ద్వారా భర్తీ చేయబడింది) రాష్ట్రపతి ఆమోదం పొందిందని గుర్తు చేశారు. దేశంలో వినియోగదారుల ఉద్యమంలో ఈ చట్టం ఒక చారిత్రక మైలురాయిగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, వారికి ఉన్న హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి వినియోగదారు వారి హక్కులు, బాధ్యతల గురించి మరింత అవగాహన పెంచుకోవడంతో పాటుగా ఇతరులకు సైతం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, కొన్న వస్తువు నాణ్యత, మన్నిక విషయంలో లోపాలు ఉన్నట్లయితే బిల్లు తీసుకోవడం మూలంగా న్యాయపరంగా వినియోగదాల హక్కులను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ అండగా ఉంటుందని, వినియోగదారులకు ఎలాంటి న్యాయ సలహాలు కావాలన్నా తమను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సభ్యులు ఇమామ్, సందెబోయిన సంపత్ కుమార్, జలగం చంద్రకళ, నాజియా, స్వాతి, బాలు నాయక్, అబిద్ భాయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

# సీపీఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**ఈనెల 26న పాల్వంచలో సీపీఐ ఎర్ర కవాత్.**

**ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం.**

**కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటిపై జండా ఎగర వెయ్యాలి**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** సీపీఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో శతవసంతాల వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు సందర్భంలో గ్రామ గ్రామాన, బస్తిలలో వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా ఈనెల 26న పాల్వంచ పట్టణంలో ఎర్ర కవాత్ తో భారీ ప్రదర్శన, పాండురంగపురం పంచాయతీ పరిధిలో 100 సంవత్సరాల పైలాన్, పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి ఎర్రగడ్డ సత్యానారాయణ స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపై సీపీఐ జండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, అన్నారపు అశోక్, శ్రీను, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్ భవనం లో సభ్యులు ఆర్ పి జోసెఫ్ వారి కుటుంబ సభ్యులు,బి కేశవరావు, కే సామ్యూల్ చే సభ్యులందరి సమక్షంలో కేక్ కటింగ్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాశస్త్యం, ప్రజలు కొరకు ఏసుప్రభువు త్యాగం గురించి తెలియజేసారు. అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అసోసియేషన్ తదుపరి కార్యాచరణ గురించి వివరించారు. అలాగే జోసెఫ్ కుమారుడు ప్రశాంత్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని వాట్సాప్ ద్వారా చూస్తానని సీనియర్స్ అనే పదం లెక్కకు మాత్రమే అని వారు చేసే కార్యక్రమాలు అన్ని యువకుల కన్నా మిన్నగా చేస్తున్నారని, సీనియర్ సిటిజన్స్ చేసే కార్యక్రమాలకు అండగా ఉంటామని తెలిపారు. సామ్యూల్ , జోసెఫ్ మనవరాళ్లు ఏసుప్రభువు ప్రార్థన గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాండురంగారావు,అంజనానందం, వెంకటప్పయ్య, విజయమోహన్ తదితర సభ్యులు ముప్పై మంది వరకు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామంలో పర్యటించిన సింగరేణి సి అండ్ ఎండీ







**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామమును సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్, సి ఎస్ ఆర్ ఫండ్స్ తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం , సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పెనగడప గ్రామంలో పర్యటించి సింగరేణి సంస్థ ద్వారా జరిగిన, జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను (ప్రభుత్వ పాఠశాల సివిల్ మరమ్మత్తు పనులు, ఫర్నిచర్, సిసి రోడ్లు, రోడ్డు సైడ్ కాలువలు, రహదారుల వెంబడి సోలార్ లైట్లు, ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, చెత్త తీసుకొనుటకు వాహనాలను, వివిధ హరితహారం ద్వారా మొక్కలు నాటిన పనులు సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించడం జరిగింది. ఈ అభివృద్ధి పనుల గురించి వెనగడప గ్రామ పంచాయతీరాజ్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. తదుపరి పెనగడపలోని పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు సింగరేణి అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు అందుకు వారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలకు సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు. తదుపరి పెనగడప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతూ స్థానికులను, సింగరేణి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కనీసం ఇంటికి మూడు చెట్లు పెంచి వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు వారికి అవసరమైన వసతులు అయిన కమ్యూనిటీ హాల్, చెరువల పూడికలు తీయించడం, వెదురు ప్లాంటేషన్, లైబ్రరీ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మించడం, వైకుంఠధామం లో బోర్ వెల్స్ నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వంటి వసతులను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి తెలియజేయడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) మరియు డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సిడిఎన్) ఎస్.కే. సుభాని, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (ఎఫ్,ఎ) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.శ్రీ రమేష్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట.సత్యనారాయణ, మేనేజర్ జికేఓసి ఎం.రామచంద్ర మురళి, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జగదాంబ, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని క్రిస్టియన్ సోదరులకు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చిన ఆర్ సిఎం చర్చి ఫాదర్ విజయరావు, చర్చి నిర్వాహకులు ఆయనకు క్రిస్టమస్ గిఫ్ట్ ఇచ్చారు. అనంతరం కొత్వాల ఆరోగ్యమాత చర్చికి వెళ్లి ఫాదర్ విజయరావు ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ సిఎం చర్చి సిస్టర్ మరియా, నిర్వాహకులు చిన్నప్ప, గుర్రం రవి, బొజ్జ రమేష్, పి ప్రకాష్, జాబి, థామస్, పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ‘తత్కాల్ అడ్మిషన్స్’ కు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్, మే నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలకు సంబంధించి అడ్మిషన్స్ పొందగోరే అభ్యర్థులు తత్కాల్ ద్వారా అడ్మిషన్స్ ను డిసెంబర్ 30వ తేదీ వరకు పొందవచ్చునని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి భాస్కర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ విద్యా సంవత్సరమునకు ఇదే చివరి అవకాశమని, వార్షిక పరీక్షలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నదని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో అడ్మిషన్స్ పొందిన వారికి ఆదివారము, ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించ బడుతున్నాయని, అభ్యర్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9866806532 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు.

# ముగిసిన యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది శిక్షణా తరగతులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 18వ తేదీ నుండి వారం రోజులపాటు జరిగిన యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 33 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ,ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమము యస్ అండ్ పి.సి. ట్రైనింగ్ సెంటర్లో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ , ఫైర్ ఫైటింగ్పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్,పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ , ఫైర్ ఫైటింగ్పై శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరిగినదని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, అతన్ని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని, ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించడానికి ఎక్కువ అవకాశం ఉన్నందున ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ యస్, పిసి విభాగానికి మంచిపేరు తీసుకురావాలని, సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని ఆదేశించారు. కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ వందనసమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణ రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్, యాక్టింగ్ జమేదార్, యస్, పిసి ఇన్ స్ట్రక్టర్లు, అన్ని ఏరియాల సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 102 నూతన వాహనాన్ని ప్రారంభించి తాటిగూడెం గ్రామపంచాయితీ లో నూతన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. సమీక్షి సమావేశం నిర్వహించి గ్రామ పంచాయితీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వారి దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోలే బోయిన శ్రీవాణి,(భట్టుపల్లీ మాజీ సర్పంచ్) తోలెం నాగేశ్వరావు,ఎర్ర సురేష్,జలగం క్రిష్ణ, గోగ్గల రవి, పోలేబోయిన రామారావు చందా శ్యాంసుందర్ పుణెం లక్ష్మణ్ కొమరం తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్స్ నుండి శ్రీశ్రీ సర్కిల్‌లో ఎన్ఎస్పి కెనాల్ పై బ్రిడ్జిని నిర్మించాలి

## -సిపిఎం డిమాండ్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 24 ఖమ్మం నగరం కెసిఆర్ టవర్స్ డబుల్ బెడ్రూమ్స్ నుంచి నేరుగా శ్రీ శ్రీ సర్కిల్ వద్ద బైపాస్ రోడ్డు ఎక్కడానికి గతంలో ఉన్న ఎయిర్పోర్టు రోడ్డును ఫార్మేషన్ చేసి ఎన్ఎస్పి కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం స్థానిక ప్రజలతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రం, దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలి పరిధిలో టేకులపల్లి లో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది అక్కడ దాదాపు 1200 కుటుంబాలు నివాసం ఉంటున్నారు వాటితోపాటు లక్ష్మీ నగరం కు చెందిన 600 కుటుంబాలు వారందరూ ఆరోగ్య సమస్యలపై గాని ఇతరత్రా అవసరాల కోసం నూతన బ్రిడ్జి నిర్మాణం చేపడితే అక్కడ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. వారు ఖమ్మం రావాలంటే ఇప్పుడున్న టేకులపల్లి బ్రిడ్జి మీదుగా మాత్రమే వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే టేకులపల్లి, ఖానాపురంలో ఉన్న ప్రజల రాకపోకలకు సరిపోక ఆరహదారి నిత్యం రద్దీగా ఉంటుంది దానివల్ల ప్రజలు అనేక రకాల అసౌకర్యాలకు గురవుతున్నారు కొన్ని సందర్భాల్లో యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయి ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చిన తర్వాత రద్దీ మరింత పెరిగింది టేకులపల్లి ప్రాంతంలో డైట్ కాలేజీ, ఐటిఐ కాలేజీ, మహిళా ప్రాంగణం, గురుకుల పాఠశాల తదితర ప్రభుత్వ సంస్థలు ఉండటం వల్ల ఆసంస్థలో పనిచేసే ఉద్యోగులు చదువుకునే విద్యార్థులు నిత్యం టేకులపల్లి ఇళ్ళ మధ్యలో ఉన్నటువంటి రహదారి పై మాత్రమే ప్రయాణించాల్సి వస్తుంది ఖానాపురం, టేకులపల్లి, డబల్ బెడ్రూమ్స్ వద్ద ప్రైవేట్ వెంచర్లు కూడా చాలా ఉన్నాయి. ఈ వెంచర్లలో ప్లాట్లు కొనుక్కున్న ప్రజలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో జనావాసాలతో ఆ



ప్రాంతం బాగా విస్తరిస్తుంది. పెరిగిన జనాభా కనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడం వల్ల ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల గతంలో ఎయిర్పోర్ట్ కోసం తీసిన 60 అడుగుల రోడ్డును పునరుద్ధరించి డబుల్ బెడ్ రూమ్స్ నుండి నేరుగా శ్రీశ్రీ సర్కిల్ బైపాస్ రోడ్డు కి ఎక్కే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలి. అలాగే మధ్యలో ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ప్రజలు నూతన కలెక్టరేట్ కు వెళ్లడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. రోడ్డు ఫార్మేషన్ చేసి బ్రిడ్జి నిర్మించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎంఎ.జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్ కె.మీరా, హవేలీ కమిటీ నాయకులు పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య, పి.నాగమణి, కుర్రి వెంకటస్వామి, వంగూరి రామ, గాలి అంజయ్య, జట్ల ఆనందరావు, దంతాల నరసింహారావు, తిప్పర్తి నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్,ఎస్కె నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు చింతల రమేష్, నాయకులు వేదగిరి మురహరి,నల్లమల సత్యనారాయణ,బోడిపూడి వీరభద్రం, శివకృష్ణ,ఎస్కె హిమాం,ఏఎం రెడ్డి,వాసు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## - ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు, - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మేరి, శాంతాక్లాజ్, షెఫర్డ్, వైజ్ మ్యాన్ వేషధారణలో పిల్లల ప్రదర్శనలు




అలరించాయి. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ పంట సాగు పై అవగాహన...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని నేలపట్ల మరియు పోచారం గ్రామా లలో రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవ ుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం కూసుమంచిలోని నెల్లూరి జగన్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ ద్వారా నేరుగా విత్తే వరి సాగు విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్ట దంపతులు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి నియోజక వర్గ క్రైస్తవ సోదరీ సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘ మాయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ క్రిస్మస్ పండుగా శుభాకాంక్షలు తెలియ జేశారు.క్రిస్మస్ అనేది కేవలం ఒక్క పండగ మాత్రమే కాదని అది మనిషిని నిరంతరం సన్మార్గములో నడిపించే దైవికమైన భావన అని సాటి మనుషులు పట్ల ప్రేమ, నిస్సహాయులపై కరుణ ఆకాశమంత ప్రేమ త్యాగం శత్రువులు పట్ల క్షమాపణ గుణం ఇవి జీసస్ తన జీవితం ద్వారా మన అందరికీ ఇచ్చిన సందేశం అని మట్టా దంపతులు అన్నారు .

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎస్ఏపి ఎస్4 అందిపుచ్చుకోవడడం లో సింగరేణి భేష్

## -డైరక్టర్ ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి సంస్థ లో ప్రస్తుతం వినియోగిస్తున్న కంప్యూటర్ అనువర్తనం (అప్లికేషన్) ఎస్ఏపి ఈఆర్పి( స్థానంలో నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హాన వెర్షన్ కు అనుకున్న సమయం కంటే ముందుగా విజయవ ంతముగా ఉన్నతీకరణ చేసినందున సింగరేణి ప్రధాన కార్యాల యములో డైరక్టర్(ఈ,ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ఈఆర్పి, ఎస్ఏపి(ఇండియా), ఎస్ఏపి-హెచ్ఆర్, ఐటి సిబ్బంది ని అభినందించారు. ఈ సంధర్భముగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశం లోనే అభివృద్ధి లో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా లో నే కాకుండా విద్యుతుత్పత్తి లో థర్మల్ , సోలార్,ఇతర రంగాలలో అడుగిడి దేశంలోనే ప్రఖ్యాతి గాంచిందన్నారు. ప్రపంచ వ్యాపార రంగం లో ఉన్న పోటీకి తగ్గట్టు సింగరేణి సంస్థను తీర్చి దిద్దడం లో ఎప్పటికప్పుడు మార్కెట్ లో ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధిపథంలో పరిగెడుతున్నదన్నారు. సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం సింగరేణి లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఎస్ఏపి ఈఆర్పి స్థానంలో నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హాన వెర్షన్ కు ఉన్నతీకరణ చేసి సింగరేణి సంస్థని టెక్నాలజీ లో ముందు వరసలో ఉంచి, రోజు వారి వ్యాపార, వనరుల కార్యకలాపాలను మరింత సమర్ధవంతం చేయడానికి, కాగితపు రహిత సంస్థగా తీర్చిదిద్దడానికి మెరుగైన ఉత్పత్తి రవాణా వ్యవస్థ కొరకు ఉన్నతీకరణ చేశామని తెలిపారు.